

## పామర్రులో రక్తదానం

**పామర్రు, ఆంధ్రప్రభ :** కే.గంగవరం మండలం పామర్రులో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 1989వ బ్యాచ్ పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఉపాధ్యాయులను సత్కరించి రక్తదాన కార్యక్రమం నిర్వహించి కాకినాడ రోటరీ బ్లడ్‌బ్యాంక్‌కు అందజేసారు. కార్యక్రమంలో అనసూరి గోపాలకృష్ణ, పిల్లి సూరిబాబు, పిల్లి ప్రతాప్‌కుమార్, పంపన రాంబాబు, వాసంశెట్టి హరిబాబు తదితరులు పాల్గొన్నారు. నాడు పనిచేసిన ఉపాధ్యాయులు అవసరాల రామకృష్ణ, అనంతరామబ్రహ్మం, సలాది గోవిందరాయుడు, నక్కా వెంకటేశ్వరరావు, చెల్లుబోయిన శ్రీనివాస రావు, షరీఫ్‌లను హైస్కూల్ ఆవరణలో ఘనంగా సత్కరించారు. పాఠశాలకు రూ.లక్ష వెచ్చించి తాము చదివిన పాఠశాలలో విద్యార్థులకోసం మరుగుదొడ్లు నిర్మించి పూర్వవిద్యార్థులు ఆదర్శంగా నిలిచారు.

## భీమేశ్వరాలయంలో కనుమ వేడుకలు



**ద్రాక్షారామ, ఆంధ్రప్రభ :** దక్షిణకాశీ ద్రాక్షారామలోని శ్రీమాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామివారి ఆలయంలో కనుమ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ఈఓ అల్లు వెంకటదుర్గాభవానీ, అర్చకులు, వేదపండితులు, ఆలయ సిబ్బంది సమక్షంలో గోపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా ధనలక్ష్మీ అమ్మవారి జాతర



**పామర్రు, ఆంధ్రప్రభ :** కే.గంగవరం మండలం సత్యవాడలో శ్రీధన లక్ష్మీ అమ్మవారి జాతర మహోత్సవాలు మూడురోజులపాటు జరిపి ఘనంగా ముగించారు. కార్యక్రమంలో సలాది వంశీయులు, గ్రామపెద్దలు పాల్గొని అమ్మవారికి కావలసిన కార్యక్రమాలను మూడురోజులు నిర్వహించారు.

# ముగిసిన సంక్రాంతి సంబరం

**అయినవిల్లి, ఆంధ్రప్రభ :** మండల ప్రజలు కొత్త ఏడాదిలో వచ్చే సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ నెల 13, 14, 15వ తేదీల్లో సంక్రాంతి పండుగను జరుపుకున్నారు. భోగిమంటలతో ప్రారంభమైన సంక్రాంతి కనుమ పండుగతో ఘనంగా ముగిసింది. మూడు రోజులుగా పల్లెలన్నీ బంధువులతో కళకళలాడాయి.మూడు రోజుల పాటు ప్రజలు సంక్రాంతి పండుగల్లో నిమగ్నమై ఉన్నారు. బుధవారం కనుమతో సంక్రాంతి పండుగ ముగిసింది.

కొత్త అల్లుళ్లతో గ్రామాలు కళ కళలాడాయి. ఆడ పిల్లలకు ముక్కు కుట్టే ఉత్సవాలు జరిపారు. గ్రామాల్లో ఆటపాటలతో చిన్నారులు అదరగొట్టారు. గాలిపటాలను ఏగురువేసి ఆనందం పొందారు. ముక్కనుమ సందర్భంగా మాంసం, మందు దుకాణాల వద్ద ప్రజలు ఎగబడ్డారు. అధిక ధరలకు మాంసం, చేపలను కొనుగోలు చేశారు.

తెలుగు రాష్ట్రాల్లో సంక్రాతి పండువ ఓ ఎత్తైతే.. అందాల సీమ కోనసీమ లో సంక్రాతి సంబరాలు మరో ఎత్తు. సంక్రాంతి అంటే కొత్త ధ్యాన్యం, కొత్త అల్లులు, కోడిపందాలు, కొత్త సినిమాలు.. అయితే కనుమ రోజున కోనసీమలో జరుపుకునే ప్రభల తీర్థం ఎంతో ప్రాశస్త్యం సంతరించుకుంది. కోనసిమ అంటేనే వేదసీమ అని పెద్దల ఉవాచ. అటువంటి వేదసీమలో తరతరాల నుంచి జరుగుతున్న "ముక్తేశ్వరంలో" ప్రభల తీర్థం వైభవాన్ని ఇంతింతా అని చెప్పరానిది. మకర సంక్రమణ



ఉత్తరాయణ మహా పుణ్యకాలంలో కనుమనాడు జరిగే ప్రభలు అత్యంత చీనమైన, చారిత్రాత్మకమైన, అతిపురాతనమైన, పవిత్రమైన సంగామం.ముక్తేశ్వరంలో అయినవిల్లి ,మడుపల్లి,విలస,సిరిపల్లి , తొత్తరమూడి ,భట్నవిల్లి గ్రామాల ప్రభలు కొలువు తీరగా వీలవల్లిపావెం శానపల్లిలంక గ్రామాల్లో ప్రభల ఉత్సవాలు ఘననీయంగా జరిగాయి.సంక్రాంతి సంబరాలు ముగియడంతో ఇతర ప్రాంతాల నుంచి స్వగ్రామాలకు వచ్చిన వారంతా తిరుగుముఖం పట్టారు.

## బెదిరిన జోడెడ్ల బండి

### తప్పిన ప్రమాదం

### నలుగురికి గాయాలు

అంబాజీపేట, ఆంధ్రప్రభ : మొసలపల్లి శివారు జగ్గన్నతోటలో బుధవారం జరిగిన ప్రభల తీర్థానికి వచ్చిన ఒక జోడెడ్ల బండికి ఎద్దురు బెదరడంతో నలుగురికి గాయాలయ్యాయి. గంగలకుర్రు నుండి జగ్గన్నతోటకు వస్తున్న జోడెడ్ల బండి తీర్థానికి వచ్చిన జనాలు, బూరాలు ఊదడంతో ఎడ్లు బెదిరి జనాల్లోకి దూసుకెళ్ళాయి. దీంతో తీర్థానికి వచ్చిన నలుగురు భక్తులకు గాయాలైనట్లు సమాచారం. గాయపడినవారిని 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు. ఎద్దులను కట్టడి చేయడంతో పెనుప్రమాదం తప్పింది. ఎడ్లను కట్టడి చేసి తిరిగి తీర్థంలోకి తీసుకువెళ్ళారు.

## ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

**కార్పొరేట్ కార్యాలయం:** 802, నటరాజ్ బై రుస్తుంజీ, వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, సర్ ఎం.వి.రోడ్, అంధేరీ ఈస్ట్, ముంబాయి-400069, మహారాష్ట్ర.
**రాజమహేంద్రవరం శాఖ:** 1వ అంతస్తు వెనుక వైపు, డి.నెం. 79-2-10/1, తిలక్ రోడ్డు, ఇ& ఎస్ రెడ్డి టవర్స్, తిలక్ రోడ్, రాజమహేంద్రవరం, తూ.గో.- 533103 (ఆం.ప్ర)

Aadhar Housing Finance Ltd

### డిమాండ్ నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3 (1)తో చదవబడే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13 (2) క్రింద. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద దిగువ సంతకందారు ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎహెచ్‌ఎఫ్‌ఎల్) యొక్క అధీకృత అధికారి అయినందున మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకుంటూ దిగువ తెలిపిన రుణగ్రహీత(ల) ("సదరు రుణగ్రహీత(లు)")కు అధీకృత అధికారి సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులు జారీచేసి వారికి జారీ చేసిన సంబంధిత డిమాండ్ నోటీసు(లు) లో పేర్కొనబడిన మొత్తాలను, అవి దిగువ కూడా ఇవ్వబడినవి, తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది. పై దానికి సంబంధించి సదరు రుణగ్రహీత(లు) లకు ఇందుమూలముగా మరోసారి తెలియజేయునది ఏమనగా సదరు రుణగ్రహీత(లు) ద్వారా వ్రాయబడిన ఏదేని ఇతర దస్తావేజులు / వ్రాతలతో చదవబడే రుణ ఒప్పందం క్రింద దిగువ పేర్కొనబడిన తేది (ల) నుండి చెల్లింపు మరియు/ లేదా పరిష్కారమయ్యే తేదీ(లు) వరకు చెల్లించవలసిన, సదరు డిమాండ్ నోటీసు (లు) లో వివరించిన విధంగా తదుపరి వడ్డీతోపాటు దిగువ పేర్కొనబడిన మొత్తాలను ఈ నోటీసు ప్రచురణ నుండి 60 రోజులలోపు, ఎహెచ్‌ఎఫ్‌ఎల్‌కు చెల్లించగలరు. రుణం యొక్క బాకీ తిరిగి చెల్లించుటకొరకు హామీగా వరుసగా సదరు రుణగ్రహీత(లు) ద్వారా ఎహెచ్‌ఎఫ్‌ఎల్ కు దిగువ ఆస్తులు తనఖా ఉంచబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత(ల)/ సహరుణగ్రహీత/ గ్యారంటూరు (ల) యొక్క పేరు | డిమాండు నోటీసు తేదీ & మొత్తం | స్థిరాస్తి యొక్క వివరం |
|---|---|---|---|
| 1. | **(లోన్ కోడ్: 20900000580 రాజమహేంద్రవరం శాఖ)** **చిన్ని శ్రీనివాస్ పిట్ట** (రుణగ్రహీత) **లక్ష్మి పిట్ట** (సహ-రుణగ్రహీత) | 09-01-2025 ₹ 5,30,170.00 | విస్తీర్ణం 61.75 చ.గ.లు గల స్థలం, దిగువ ఆస్తి యావత్తు: తూర్పు గోదావరి జిల్లా, పిడింగొయ్యి సబ్ రిజిస్ట్రీ, రాజమహేంద్రవరం రూరల్ మండలం, కాతేరు గ్రామపంచాయతీ, కాతేరు గ్రామం, ఆర్ఎస్ నెం. 112/4, దీనిలో భూమి ఆస్తి ఎ.లు 0.12 1 1/2 సెంట్లు కలిగినది, సెంట్రల్ భూమి ఆస్తిలో ఎ.లు 0.05 సెంట్లు కలిగినది, ఉత్తరం వైపు స్థలంలో 61.75 చ.గ.లు కలిగిన స్థలం. **సరిహద్దులు (డి నెం.5-71 దగ్గర)** : **తూర్పు**: కె స్వర్ణ నకు చెందిన ఆస్తి- 19.6 అడుగులు, **పడమర**: గోసాల ప్రసాద్‌నకు చెందిన ఆస్తి- 19.6 అడుగులు, **ఉత్తరం**: రోడ్డు- 28.6 అడుగులు, **దక్షిణం**: పిట్ట దావీదునకు చెందిన ఆస్తి - 28.6 అడుగులు. |

ఒకవేళ **సదరు రుణగ్రహీతలు** పైన పేర్కొనబడిన విధంగా ఎహెచ్‌ఎఫ్‌ఎల్‌కు చెల్లించడంలో విఫలమైతే, వ్యయాలు మరియు పరిణామాలకు సదరు రుణగ్రహీతల పూర్తి రిస్కుతో చట్టం యొక్క సెక్షన్ 13 (4) మరియు వర్తించే రూల్స్ క్రింద పై హామీగల ఆస్తులపై ఎహెచ్‌ఎఫ్‌ఎల్ వారు చర్య తీసుకొనగలరు. ఎహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా పద్ధతుల ద్వారా పైన పేర్కొనబడిన ఆస్తులు బదలాయించుటకు చట్టం క్రింద సదరు రుణగ్రహీతలు నిషేధించబడినారు. సదరు చట్టం యొక్క నిబంధనలు లేదా రూల్స్‌ను ఉల్లంఘించే లేదా ఉల్లంఘించుటకు ప్రయత్నించే ఎవరేని వ్యక్తి చట్టం క్రింద ఏర్పాటు చేయబడిన విధంగా జైలు శిక్ష మరియు / లేదా అపరాధ రుసుము విధింపబడుట కొరకు బాధ్యుడవుతాడు.

ప్రదేశం : రాజమహేంద్రవరం
తేది : 16-01-2025

సం/- అధీకృత అధికారి
ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# కూళ్ళలో తాడాల వంశీయుల ఆత్మీయకలయిక

**పామర్రు, ఆంధ్రప్రభ :** కే.గంగవరం మండలం కూళ్ళ మల్లవరం నుండి తాడాల రామచంద్రుడు అమ్మాలమ్మ కుటుంబసభ్యులు దేశవిదేశాల్లో ఇంజనీర్‌లు, డాక్టర్‌లుగా స్థిరపడ్డారు. వారంతా స్వగ్రామం కూళ్ళమల్లవరం వచ్చి ఒకే వేదికగా కలిసారు. వీరిలో తాడాల వెంకటరామ్మోహన్‌రావు ఆర్అండ్‌బీ డీఈగా రామచంద్రపురం నియోజకవర్గంలో సుదీర్ఘకాలం పనిచేసి పలు సేవలందించారు. మానవీయ సంబంధాలు దూరమవుతున్న తరుణంలో బంధాలు, అనుబంధాలకు విలువనివ్వాలనే లక్ష్యంతో సుదూరప్రాంతాల్లో ఉండి ఎంత బిజీగా ఉన్నా వారి జ్ఞాపకాలకోసం తాడాల వంశీయులకు చెందిన రామ్మోహన్‌రావు ఖర్చుకు వెనకాడకుండా రప్పించి ఉదయంనుండి సాయంత్రం వరకు కూళ్ళ మల్లవరంలో సుమారు వందమంది గడిపి ఈ సంక్రాంతికి ఆదర్శంగా నిలిచారు.



## శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

### వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా **30 జనవరి, 2025**న మ॥**03.00**గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| క్ర. సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | జూబ్లీహిల్స్ | 103942512271 | గొర్రెల కె కుమార్ | తండ్రి వెంకటేశ్వరరావు | ఇం.నెం. 54-3-3, 4వ అంతస్తు, డి.నెం. 401, మెర్సీ ల్యాండ్స్, రాజమహేంద్రవరం (అర్బన్), అద్దెపల్లి కాలనీ, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్- 533103 | 05-07-2024 | 210254.69 |
| 2. | జూబ్లీహిల్స్ | 103942512934 | గట్టి వి వెంకట సత్యనారాయణ | తండ్రి రామ క్రిష్ణ | 20-1037, 20-1037, వేమగిరి, ఐత్తిన సుబ్బారావు కాలనీ, దవళేశ్వరం, తూర్పుగోదావరి, ఆంధ్రప్రదేశ్- 533125 | 06-09-2024 | 91717.76 |
| 3. | జూబ్లీహిల్స్ | 103942512994 | అమలదాసు సి మల్లేష్ | తండ్రి సుబ్బారావు | 10-94, సున్న వారి వీధి, ద్రాక్షారామం, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్- 533262 | 12-09-2024 | 210338.77 |

**వేలం తేది : 30 జనవరి 2025న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్